మెయిన్

# టీ-మీడియా


సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 162
పేజీలు : 3

బుధవారం 07 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## వైద్యులు, సిబ్బంది ఖాళీల భర్తీ

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**టి మీడియా ,జనవరి 6 , హైదరాబాద్ బ్యూరో :**

శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ లాబ్ ప్రారంభిస్తామని తెలిపారు. సింగరేణి ఆసుపత్రుల్లో మార్చి నాటికి వైద్యులు, సిబ్బంది ఖాళీల భర్తీ చేస్తామని వెల్లడించారు. సింగరేణి కార్మికుల సంక్షమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

**పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియ**

సింగరేణిపై అసెంబ్లీలో పలువురు సభ్యుల ప్రశ్నలకు డిప్యూటీ సీఎం భట్టి సమాధానం ఇచ్చారు. 32 మంది డాక్టర్ల కోసం నోటిఫికేషన్ ఇచ్చామని వాటిని త్వరలో భర్తీ చేస్తామన్నారు. ఇప్పటికే 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియ జరుగుతోందన్నారు. రామగుండంలో క్యాత్ ల్యాబ్ నిర్మాణం పీపీపీ మోడల్‌లో చేపడుతున్నట్లు తెలిపారు. కాంట్రాక్ట్ అవార్డు పూర్తయిందని, 75 రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. విశ్రాంత ఉద్యోగులకు సింగరేణి ఆసుపత్రుల్లో ఔషధాల సౌకర్యం కల్పిస్తున్నారు.

**ఖాళీ స్థలాల కేటాయింపుపై చర్చిస్తాం**

సీపీఆర్ఎంఎస్ పథకం అందుబాటులో ఉందని, విశ్రాంత ఉద్యోగులు రూ.8 లక్షల వరకు మందులు తీసుకునే అవకాశం ఇస్తున్నామని భట్టి తెలిపారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సింగరేణి పరిధి ఖాళీ స్థలాల్లో కేటాయింపుపై బోర్డులో చర్చిస్తామన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అభిప్రాయపడ్డారు.

**సింగరేణికి ఇవ్వకుండా వేలం వేస్తున్నారు**

కేంద్ర విధానాలతో రాష్ట్ర బొగ్గు గనులు సింగరేణికి ఇవ్వకుండా వేలం వేస్తున్నారని ఉపముఖ్యమంత్రి ఆక్షేపించారు. బొగ్గు గనుల వేలం ద్వారా ప్రైవేట్ ఏజెన్సీలు రంగ ప్రవేశం చేస్తున్నాయన్నారు. గతంలో వేలంలో పాల్గొనకపోవడం వల్ల సింగరేణి కొన్ని గనులను కోల్పోయినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణికి కొన్ని బొగ్గు బావులు దక్కేలా చేసినట్లు చెప్పారు.సూపర్ స్పెషాలిటీ హస్పిటల్?కు సంబంధించి ఇప్పటికే ఉద్యోగుల కోసం రెఫరల్? ఆసుపత్రులను కూడా చూస్తున్నాం. అట్లాగే ఖాళీగా ఉన్న హస్పిటల్స్?లో కొంతమంది డాక్టర్లు స్పెషలిస్టులు లేరని సభ్యులు అడిగారు. దీనికి సంబంధించి నోటిఫికేషన్? కూడా ఇచ్చాం. 11 మంది కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారు. మిగిలిన 32 మందికి సంబంధించి ప్రకటన ఇవ్వడం జరిగింది. త్వరలోనే వాటిని కూడా భర్తీ చేస్తారు. అలాగే 175 మంది పారామెడికల్? సిబ్బంది అంతర్గత నియామక ప్రక్రియలో ఉన్నది. 2026 మార్చి నెలలో చేపట్టడం జరుగుతావుంది. రిటైర్డ్? అయిన ఎంప్లాయిస్?కి మెడిసిన్ ఫెసిలిటీ ఉంది. వారికి సీపీఆర్?ఎమ్?ఎస్? స్కీమ్? కూడా అందుబాటులో ఉంది. మిగతా టర్మినల్ బెనిఫిట్స్ కూడా అందచేయడం జరుగుతుంది. క్యాత్? ల్యాబ్?కు సంబంధించి ఇప్పటికే పీపీపీ మోడల్?లో పిలిచారు. కాంట్రాక్ట్ అవార్డ్ చేయడం కూడా జరిగింది. రామగుండంలో దీనిని 75 రోజుల్లో ప్రారంభిస్తాం. ఒకప్పుడు బొగ్గు తీయడం అనేది మోనోపాలి. ఇప్పుడు ఆ మోనోపాలి నుంచి ప్రైవేటైజేషన్?లోకి దేశం ప్రపంచం కూడా వచ్చేసింది. కేంద్రప్రభుత్వం మన రాష్ట్రంలోని బొగ్గుబావులు కేటాయించాల్సింది పోయి ఇప్పుడు వేలం వేస్తుంది. ఈ పోటీలో ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటున్నాయి. ఈ కారణంగా సింగరేణి తట్టుకుని నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సింగరేణి ఉద్యోగులకు మాత్రం సంక్షమంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం -భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎంజాబ్ క్యాలెండర్ విషయంలో సామాజిక అంశాన్ని పరిశీలిస్తున్నామని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హ్యూసెంట్రియో, సిస్టా ఐటీ సంస్థల ద్వారా వెయ్యి చొప్పున ఉద్యోగాలు వస్తాయన్నారు. పోచారం ఇన్ఫోసిస్ సంస్థ విస్తరణ ద్వారా 17 వేల మంది ఉపాధి పొందుతున్నారని చెప్పారు. విప్రో సంస్థ విస్తరణ ద్వారా మరో 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు.

# అసైన్డ్ భూముల అన్యాక్రాంతం


- బైనంబర్లతో రిజిస్ట్రేషన్లు
- వణుకు పుట్టిస్తున్న కేఎస్ఏఏసీ నివేదిక

**టి మీడియా ,జనవరి 6 , హైదరాబాద్ బ్యూరో :**

కొందరు రెవెన్యూ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ, అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చి అన్యాక్రాంతం చేసినట్లు ఆరోపణలున్నాయి. నిజ నిర్ధారణ చేసేందుకు ప్రభుత్వం విచారణ ప్రారంభించిన విషయం తెలిసిందే. మొదటగా సిద్దిపేట జిల్లాలో భూముల స్థితిగతుల మార్పిడిపై సాంకేతికతను వినియోగించి ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టింది. ధరణి పోర్టల్‌లో జరిగిన భూ లావాదేవీలపై కేరళకు చెందిన ః కేరళ సెక్యూరిటీ ఆడిట్ అండ్ అష్యూరెన్స్ సెంటర్ (కేఎస్ఏఏసీ)ః ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను రెండు రోజుల కిందట రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించినట్లు సమాచారం. సంగారెడ్డి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూ మార్పిడిపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని నిర్ణయించారు. ఒక్కొక్కటిగా ఉక్కుపాదం మోపుతుండటంతో అక్రమార్కుల్లో వణుకు పుడుతోంది.

**ఎన్వోసీలు జారీ...**

డిజిటల్ లావాదేవీల్లో జరిగిన అక్రమాలపై చేపట్టిన కేరళ సంస్థ నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో సిద్దిపేట జిల్లాలో 448 ఎకరాల ప్రభుత్వ భూములను పట్టాభూములుగా మార్పిడి చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు సమాచారం. సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహించిన ఓ ఉన్నతాధికారి నిబంధనలు ఉల్లంఘించి, పలు అసైన్డ్ భూములకు ఎన్వోసీలు జారీ చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని శివారులోని పటాన్‌చెరులో వేలాది ఎకరాల అసైన్డ్ భూములను సమీపంలోని పట్టా భూములకు చెందిన సర్వే నంబర్లకు చెందిన బైనంబర్లతో రిజిస్ట్రేషన్లు పూర్తి చేశారు. ఇదే విధంగా కంది, సదాశివపేట, పటాన్‌చెరు మండలాల్లో విలువైన అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఆయా భూముల్లో స్థిరాస్తి వెంచర్లు వెలవడమే కాకుండా ప్లాట్లుగా చేసి విక్రయించారు.



**అసైన్డు భూములు అంటే ..?**

అసైన్డ్ భూములు అంటే భూమి లేని నిరుపేదలు, వెనుకబడిన వర్గాల సాగు లేదా నివాస అవసరాల కోసం ప్రభుత్వం ఉచితంగా కేటాయించిన ప్రభుత్వ భూములు. ఇవి కేవలం అనుభవించడానికి మాత్రమే. వీటిని విక్రయించడం, బహుమతిగా ఇవ్వడం లేదా బదిలీ చేయడం నిషిద్ధం. తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల చట్టం 1977 ప్రకారం, ఇటువంటి లావాదేవీలు చట్టవిరుద్ధం. లబ్ధిదారులు ఇతరుల పేరిట తమ భూములను ప్రభుత్వ దస్త్రాల్లో మార్చుకునేందుకు వీలు లేకుండా ఈ భూములను నిషేధిత జాబితా22(ఎ)లో నమోదు చేశారు. అసైన్డ్‌దారులు మరణిస్తే వారసులకు సంక్రమిస్తుందే తప్ప ఇతరులకు దానిపై హక్కు ఉండదు.

**నింబంధనలు ఉల్లంఘిస్తే...**

ఏమైనా షరతులను ఉల్లంఘించినట్లయితే అసైన్డ్ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు. తెలంగాణ అసైన్డ్ భూముల చట్టం సెక్షన్ 5(1) ప్రకారం కలెక్టర్ లేదంటే ఎమ్మార్వో స్థాయికి తగ్గని అధికారులు అసైన్డ్ భూముల జాబితాను రిజిస్ట్రేషన్ అధికారులకు అందజేయాల్సి ఉంది. నిబంధనల ప్రకారం అసైన్డ్ భూములను రిజిస్టర్ చేసే అధికారం సబ్ ?రిజిస్ట్రార్?కు లేదు. అసైన్డ్ చట్టం ప్రకారం ఏ అధికారి అయినా నిబంధనలను ఉల్లంఘిస్తే ఆరు నెలల సాధారణ జైలు, రూ.10 వేల వరకు జరిమానా విధించవచ్చు.

# సర్ ఎఫెక్ట్

## 2.8 కోట్ల ఓట్లు తొలగింపు



**టి మీడియా ,జనవరి 6 , ఢిల్లీబ్యూరో :**

ఓటర్ల జాబితాకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం పలు రాష్ట్రాల్లో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) చేపట్టిన సంగతి తెలిసిందే. దీని ద్వారా అక్రమ ఓట్లను తొలగిస్తున్నారు. తాజాగా యూపీలో చేపట్టిన సర్ నివేదిక ఆధారంగా ఓటర్ల జాబితాపై ముసాయిదాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీని ప్రకారం యూపీలో 2.89 కోట్ల ఓట్లను తొలగించారు. వీరిలో 46 లక్షల ఓట్లు మరణించినవారివి. మిగిలిన ఓట్లలో 2.17 కోట్ల మంది ఓటర్లు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లారు.అలాగే 25.47 లక్షల మంది డూప్లికేట్ ఓట్లు కలిగి ఉన్నారు. యూపీలో తాజా జాబితా ప్రకారం.. 15,000 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నారు. తాజా జాబితాకు సంబంధించి అభ్యంతరాలున్నా.. తమ పేర్లు లిస్టులో లేకున్నా ఫిబ్రవరి 6 వరకు ఫిర్యాదుచేయవచ్చు. ఫాం 7, 8లలో స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదులు, పరిశీలన అనంతరం తుది జాబితాను మార్చి 6న విడుదల చేసే అవకాశం ఉంది. ఈ అంశాల్ని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి నవదీప్ రిన్వా మంగళవారం వెల్లడించారు. ఈ జాబితాను రాష్ట్రంలోని పార్టీలకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు. యూపీలో గతంలో 15.44 కోట్ల ఓట్లు ఉండగా.. తాజా ముసాయిదా ప్రకారం.. 12.56 కోట్ల మంది ఓటర్లు మాత్రమే ఉంటారు.అంటే దాదాపు 18.7 శాతం ఓట్లను తొలగించినట్లైంది. ఇంతకుముందు సర్ ఆధారంగా తమిళనాడులో 15 శాతం, గుజరాత్ లో 14.5 శాతం ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. కేంద్ర ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో గత ఏడాది సర్ నిర్వహించింది. ఇక.. యూపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. మరోవైపు సర్ పై కాంగ్రెస్ సహా ప్రతిపక్షలు విమర్శలు చేస్తున్నాయి. దొంగ ఓట్లను తొలగించే పేరుతో.. ఇండియా కూటమి గెలిచిని నియోజకవర్గాల్లోనే ఓట్లను ఎక్కువగా తొలగిస్తున్నట్లు ప్రతిపక్షలు ఆరోపిస్తున్నాయి.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి


**ఇరుసుమండ బ్లోఅవుట్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష**

**టి మీడియా ,జనవరి 6 , కోనసీమ :**

బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో జరిగిన బ్లో అవుట్ ప్రమాదంపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులను సంబంధిత అధికారులు సీఎంకు వివరించారు. గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు, ప్రజల రక్షణకు వివిధ విభాగాలు తీసుకుంటున్న చర్యలను హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, ఇతర అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ఆయా గ్రామాల ప్రజలకు అందుతున్న సహాయ చర్యలపైనా ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడారు.

**బాధితులకు పరిహారం అందించాలి**

ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతారని, వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితి వివరించి అండగా నిలవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమస్య పూర్తిగా తీరే వరకు ఇళ్లు, ఊళ్లు వదిలిన వారు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి పరిహారం అందించాలని ఆదేశించారు.



**ఓఎన్జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో సమావేశం**

మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సాయాన్ని తీసుకోవాలని సూచించారు. అక్కడ సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం అందించాలని చెప్పారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ఓఎన్జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో త్వరలో సమావేశం నిర్వహించాలని చంద్రబాబు ఆదేశించారు.

**అసలేటం జరిగిందంటే** పచ్చని కోనసీమలో బ్లోఅవుట్ ప్రజలను మరోసారి భయభ్రాంతులకు గురి చేసింది. భీకర ధ్వనితో పేలుళ్లు, ఎగసిన మంటలతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో స్థానికులు ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలోని మోరి-5 డ్రిల్లింగ్ సైటులో సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో గ్యాస్ లీకేజీ ఆరంభమైంది. 12.35 గంటలకల్లా నిప్పు తోడవడంతో 30 మీటర్ల ఎత్తున అగ్నిజ్వాలలు ఎగసిపడ్డాయి. ఇవి కొనసాగుతూనే ఉన్నాయి. ఈ హఠాత్పరిణామంతో సమీపంలోని ఇరుసుమండ, లక్కవరం గ్రామస్థులు తల్లడిల్లిపోయారు.

**గ్యాస్ పీడన స్థాయి అంచనా తప్పి**

ఇరుసుమండ సమీపంలోని మోరి-5 సైటులో 1993లో గ్యాస్, చమురు నిక్షపాల వెలికితీత ప్రారంభమైంది. తర్వాత కాలంలో ఈ బావిలో నిక్షపాల పీడన స్థాయి తగ్గిపోయి నీరు ఎక్కువగా వచ్చింది. ఇందులో నిక్షపాల వెలికితీతకు 2024లో డీప్ ఇండస్ట్రీ లిమిటెడ్ కంపెనీకి లీజుకు అప్పగించారు. తాజాగా 2,700 మీటర్ల లోపల కొత్త జోన్‌లోకి వెళ్లేటప్పుడు లాగింగ్ టూల్ టెస్టింగ్ ద్వారా బాంబింగ్ ప్రక్రియ నిర్వహించారు. సోమవారం అనూహ్యంగా 2,500 పీడన స్థాయి (పీఎస్ఐ)లో గ్యాస్ బయటకు రాగా నియంత్రించేందుకు ్రమికల్ మడ్ పంపింగ్ ప్రక్రియ చేపట్టారు.పీడన స్థాయి విపరీతంగా ఉండటం, మడ్ పంపింగ్ అదుపు చేయకపోవడంతో గ్యాస్ భారీగా ఎగజిమ్మింది. బ్లో అవుట్ ప్రివెంటర్ (బీవోపీ) ను నియంత్రించే స్థాయిని మించి అది బయటకు రావడంతో సిబ్బంది వెంటనే అక్కడి నుంచి బయటకు వచ్చేశారు. బీవోపీ వద్ద రాపిడికి అగ్నికీలలు, రెండు సార్లు పేలుళ్లు తోడవడంతో ఒక్కసారిగా ఆ ప్రాంతం భగ్గుమంది. గ్యాస్‌తో పాటు మంటలు ఒకేసారి వ్యాపించి ఉంటే అక్కడ పని చేస్తున్న వారికి ప్రాణనష్టం జరిగేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఫిబ్రవరి 1 లేదా 2 కేంద్ర బడ్జెట్ తేదీపై సందిగ్ధత

- సంప్రదాయాన్ని అనుసరిస్తారా

**టి మీడియా ,జనవరి 6 , ఢిల్లీబ్యూరో :**

కొంగొత్త ఆశలతో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ బడ్జెట్‌పై మధ్యతరగతి ప్రజలు, రైతులు, యువత.. ఇలా ప్రతీ ఒక్కరూ కోటి ఆశలు పెట్టుకున్నారు. అదే సమయంలో నిర్మలమ్మప్రవేశపెట్టే ఈ బడ్జెట్ గురించి ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్రంగా చర్చ నడుస్తోంది.

**ఎందుకంత చర్చ**

ఏటా బడ్జెట్‌ను ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. 2017 నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోంది. అయితే, ఈ సారి ఫిబ్రవరి 1వ తేదీన ఆదివారం పడింది. దీంతో ఆ రోజు సెలవు కావడంతో బడ్జెట్ ప్రవేశ పెడతారా..? లేదా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్‌ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టొచ్చన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ అంశం ఆసక్తికరంగా మారింది. అయితే, దీనిపై కేబినెట్ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

**ఆదివారం కూడా పార్లమెంట్**

అయితే, వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. 2016 తొలిసారి అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 2025లో బడ్జెట్‌ను నిర్మలమ్మ శనివారం ప్రవేశపెట్టారు. గతంలో ఆదివారాల్లో పార్లమెంట్ సమావేశమైన సందర్భాలు కూడా ఉన్నాయి. కరోనా సమయంలో (2020), అలాగే పార్లమెంట్ తొలి సమావేశం 60వ వార్షికోత్సవం సందర్భంగా 2012, మే13వ తేదీన ఆదివారం నాడు సభ జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే,



ఆదివారం నాడు కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు.

**ఫిబ్రవరి 1నే ఎందుకు**

పలు నివేదికల ప్రకారం.. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి రోజున సమర్పించేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం భారత కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించుకునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదించాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తర్వాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమెదించేవారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండటంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద ప్రక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది.



# పింఛన్ల పెంపుపై ప్రభుత్వం గుడ్ న్యూస్

**టి మీడియా ,జనవరి 6 , హైదరాబాద్ బ్యూరో :**

దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఎన్నికల హామీలను అమలు చేయడమే లక్ష్యంగా.. ఆసరా పింఛన్ల పెంపుతో పాటు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సంక్షమ పథకాలను అమలు చేస్తుంది. ఈ క్రమంలోనే ముఖ్యంగా దివ్యాంగులకు నెలకు రూ.6,000 పింఛన్ అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మేరకు వృద్ధులు, ఇతర వర్గాలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.2,016 పింఛన్‌ను రూ.4,000కు, అలాగే దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.4,016 పింఛన్‌ను రూ.6,000కు పెంచే దిశగా ఆర్థిక శాఖతో కలిసి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని

**ఆర్థిక శాఖ ప్రణాళిక** ఎన్నికల హామీ మేరకు వృద్ధులు, ఇతర

3లో..

# యాగంటికి పెరుగుతున్న ఆదాయం

- వసతులు లేక భక్తుల ఇబ్బందులు

**టీ మీడియా, జనవరి 6, నంద్యాల :**



ఏకశిలపై శివపార్వతులు కొలువుదీరి ఉండటం. అగస్త్య మహాముని తపస్సు చేసిన ప్రాంతం, బ్రహ్మంగారు కాలజ్ఞానం రాసిన వేదిక. ఇరవై ఏళ్లకు ఒకసారి అంగుళం ఎత్తు పెరుగుతున్న బసవన్న. చుట్టూ కొండలు. ఆహ్లాదకరమైన ప్రకృతి సౌందర్యంతో పరవశింపజేసే పుణ్యక్షత్రాల్లో నంద్యాల జిల్లాలోని బనగానపల్లె సమీపంలో ఉన్న యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయం ఒకటి. ఇక్కడ కనీసం భక్తులకు 'వసతి' లేక ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల నూతన పాలకమండలి కొలువుదీరిన నేపథ్యంలో భక్తుల సౌకర్యాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**క్షత్ర పరిధిలో దేవాదాయశాఖకు సొంత స్థలం లేదు** : ఆలయానికి సంబంధించి 96 ఎకరాల మాన్యం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఆ భూములు బనగానపల్లి మండలంలో వివిధ ప్రాంతాల్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. క్షత్ర పరిధిలో దేవాదాయశాఖకు సొంత స్థలం లేకపోవడం గమనార్హం. ఉన్న కొంత స్థలాన్ని ఇతరులు ఆక్రమించుకుంటున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆలయం ఎదురుగా కొండలు ఉన్నాయి. వాటిని తొలగిస్తే కొంత వరకు అభివృద్ధి పనులు చేపట్టొచ్చని స్థానికులు వివరిస్తున్నారు. కానీ అందుకు

2లో..

# జ్యోతి యర్రాజీకి రూ.30 లక్షలు ఆర్థిక సాయం

- **అండగా ఉంటామని మంత్రి లోకేశ్ హామీ**

**టీ మీడియా, జనవరి 6, విశాఖ :**

దక్షిణ కొరియాలోని గుమి వేదికగా జరిగిన ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో స్వర్ణ పతకం గెలిచిన విశాఖకు చెందిన స్టార్ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజీ కుటుంబ సభ్యులతో కలిసి ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్?ను కలిశారు. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్?షిప్?లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్?లో 12.96 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరి సరికొత్త చాంపియన్?షిప్? రికార్డు నెలకొల్పిన జ్యోతి యర్రాజీని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అంతర్జాతీయ వేదికపై భారత కీర్తిప్రతిష్టలను పెంచారని ప్రశంసించారు. జ్యోతి యర్రాజీ కుటుంబ యోగ క్షమాలను మంత్రి నారా లోకేశ్? అడిగి తెలుసుకున్నారు.వచ్చే ఒలింపిక్స్?లో మెడల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. ఇందుకు అన్ని విధాలా తాము అండగా నిలుస్తామని లోకేశ్? హామీ ఇచ్చారు. కసి, పట్టుదల వల్లే ఈ స్థాయికి వచ్చారని, భవిష్యత్?లో దేశం మొత్తం తన వెంట నిలుస్తుందని లోకేశ్? భరోసా ఇచ్చారు. వచ్చే ఏషియన్ గేమ్స్, కామన్ వెల్త్ గేమ్స్ సన్నద్ధత కోసం జ్యోతి యర్రాజీకి రూ.30.35 లక్షల ఆర్థిక సాయాన్ని లోకేశ్? చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.




**ఛాంపియన్‌షిప్ రికార్డును తిరగరాసిన జ్యోతి**

అదిరే ప్రదర్శనతో ఆసియా అథ్లెటిక్స్‌లో వరుసగా రెండో స్వర్ణం సాధించింది. ఈ సారి ఛాంపియన్‌షిప్ రికార్డుతో గెలవడం విశేషం. 100 మీటర్ల హర్డిల్స్ రేసును జ్యోతి 12.96 సెకన్లలో ముగించి సత్తా చాటుకుంది. 1998లో ఓల్గా షిషిజినా (కజకిస్తాన్)లో, 2011లో సున్ యావీ (చైనా)లో నెలకొల్పిన ఛాంపియన్‌షిప్ రికార్డు (13.04 సెకన్లు)ను తిరగరాసింది. 2023లోనూ జ్యోతి స్వర్ణ పతకాన్ని(13.09) సాధించింది. 100 మీ హర్డిల్స్‌లో వరుసగా రెండు, అంతకంటే ఎక్కువసార్లు పసిడి పతకాలు సాధించిన అయిదో క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ.

**ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా**

విశాఖకు చెందిన జ్యోతి యర్రాజీ ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా అంతర్జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది. ఇప్పటి వరకు తొమ్మిది సార్లు జాతీయ రికార్డులు తిరగరాసింది. 20కి పైగా అంతర్జాతీయ పతకాలు సాధించింది. ఇప్పటికే భారత్‌లో వేగంగా పరిగెత్తే మహిళా హర్డ్‌లర్‌గా గుర్తింపు తెచ్చుకుంది.

**ప్రేక్షకులు లేకున్నా**

ఇటీవల దక్షిణ కొరియాలో జరిగిన 2025 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్ 12.96 సెకన్లలో పూర్తి చేసి స్వర్ణం సాధించింది. 13 సెకన్లలోపు దీన్ని సాధించిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించింది. స్టేడియంలో అంతగా ప్రేక్షకులు లేకున్నా ఆమె అద్భుత ప్రదర్శనతో దేశానికే గర్వకారణంగా నిలిచింది.దీంతో సామాజిక మాధ్యమాల్లో ఆమె పేరు మార్మోగిపోయింది. ఇన్ని రికార్డులు, పతకాలు సాధిస్తున్నా ఇప్పటికీ తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభించట్లేదని క్రీడాభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే శనివారం ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్స్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.

**లోకేశ్‌ను కలిసిన వెయిట్ లిఫ్టర్ చంద్రిక**

ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్‌ను గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్, క్రీడాకారిణి బొల్లినేని చంద్రిక సోమవారం కలిశారు. ఇటీవల తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో జరిగిన ఆసియా ఓపెన్ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన ఆమెను మంత్రి అభినందించారు.గతంలో కూడా ఆమె అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పతకాలు సాధించారు. అందులో 2018 ఆసియా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు కాంస్య పతకాలు సాధించారు. అంతేకాకుండా 2017 కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం వంటివి కూడా కైవసం చేసుకున్నారు.



# అమెరికా దురాక్రమణను ఆపండి

- **సిఐటియు మెదక్ జిల్లా కమిటీ**

**టీ మీడియా, జనవరి 6, టేక్మాల్ ప్రతినిధి:**

టేక్మాల్ లో సిఐటి సమావేశంలో జిల్లా నాయకురాలు. నరసమ్మ మాట్లాడారు.వెనిజులాలోని వివిధ ప్రదేశాలపై అమెరికా బాంబు దాడి చేయడం ద్వారా చేపట్టిన దురాక్రమణ చర్యను సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. వెనేజులా అధికార మార్పు తీసుకురావటానికి, మధురో ప్రభుత్వాన్ని అస్థిరపరచటానికి గత కొన్ని వారాలుగా అమెరికా వెనిజులా చుట్టూ తన సైనిక మరియు నావికా దళాలను సమీకరించింది. డిసెంబర్ 2025 మొదటివారంలో ప్రకటించిన అమెరికాజాతీ యభద్రతావ్యూహం 2025యొక్కనిజస్వరూపం ఇప్పుడుబయటపడింది. పశ్చిమార్ధగోళంలో అమెరికా దళాల కేంద్రీకరణ మరియు మొత్తం ప్రాంతాన్ని తన నియంత్రణలోకి తీసుకు రావాలనే ఉద్దేశ్యాన్ని ట్రంప్ ప్రకటించడం పొరుగుదేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవటమే. 2017, 2018 లో కూడా ఇదే తరహాలో వ్యాఖ్యలు చేయటం మనం చూసాము. ముఖ్యంగా వెనెజులా, నికరాగువ, క్యూబాలకు వ్యతిరేకంగా ఈ రకంగా దాడులకు ప్రయత్నిస్తోంది..అమెరికా దురాక్రమణను వెంటనే ముగించాలని, కరేబియన్ సముద్రం నుండి తన దళాలన్నింటినీ ఉపసంహరించుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేస్తోంది. లాటిన్ అమెరికాను శాంతి ప్రాంతంగా ప్రకటించాలి. సార్వభౌమ దేశాల అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోవడానికి అనుమతించకూడదు.అమెరికా దురాక్రమణను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఒక తీర్మానాన్ని ఆమోదించాలి. వెనిజులాపై తన దురాక్రమణను వెంటనే ఆపడానికి అమెరికాపై అంతర్జాతీయ ఒత్తిడి పెంచాలని సీఐటీయూ డిమాండ్ చేస్తోంది.భారత ప్రభుత్వం ఈ దాడులను ఖండిస్తూ వెంటనే ప్రకటన చెయ్యాలని కూడా సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది . ఈ కార్యక్రమంలో, కృష్ణ, నర్సింలు, శివయ్య, శంకర్, లో ఉన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలు అరికట్టాలి

**టీ మీడియా, జనవరి6, పెబ్బేరు :**

పెబ్బేరు మండల పరిధిలోని వైశాఖపూర్ గ్రామంలోని ప్రగతి విద్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు అవగాహన సదస్సు నిర్వహించారు స్కూల్ బస్సులు కండిషన్లో ఉండే విధంగా చూసుకోవాలి డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ చూడటం మందు తాగి నడపటం నిద్రమత్తులో నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఎంబీఏ వాసుదేవరావు అన్నారు డ్రైవర్లు వీటన్నిటికీ దూరంగా ఉండి జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు నడిపే వాళ్ళు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు కార్లు నడిపేవారు విధిగా సిరివెళ్లతో ధరించాలన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీస్కుళ్లి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఆయన చెప్పారు ముఖ్యంగా స్కూల్ బస్సులు ఫిట్నెస్ విషయంలో రాజీ పడకూడదు అన్నారు ఈ సందర్భంగా పిల్లలు స్కూల్ సిబ్బంది గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో 106 వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావుతో పాటు అధికారులు స్కూల్ కరస్పాండెంట్ భీంసాగర్ సిబ్బంది గ్రామ ఉప సర్పంచ్ మాజీ ఎంపీటీసీ సత్యం సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# నోటీసులు లేకుండానే ఇండ్ల కూల్చివేత

- **బాధితుల ధర్నా ట్రాఫిక్ జామ్**

**టి మీడియా ,జనవరి 6 , పెద్దపల్లి :**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. రామగుండం 3 ఏరియా ఓసీపీ 2 విస్తరణలో భాగంగా సింగరేణి యాజమాన్యం భూసేకరణ పనులను ప్రారంభించడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా.. ఎలాంటి నోటీసులు జారీచేయకుండానే ఇండ్లను కూల్చివేశారని బాధితులు ఆగ్రహం వ్యక్తంచేశారు.కొద్దిరోజుల క్రితమే బుధవారంపేటలో ఉన్న పాత నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కేటాయించిన అధికారులు, కొత్తగా వెలిసిన ఇండ్లకు అనుమతి ఇవ్వకుండా ఆదేశాలిచ్చారు. బుధవారంపేట గ్రామాన్ని పూర్తిగా సింగరేణి సేకరించాలని, లేదంటే పనులను అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించినా కొద్ది రోజులుగా ఆ గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో రామగిరి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ, సింగరేణి అధికారుల సమక్షంలో అక్రమ కట్టడాలనే నెపంతో బుధవారంపేటలోని పలువురు బాధితుల ఇండ్లను కూల్చివేశారు.అయితే ఈ కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, ఆ ఇండ్ల వద్ద ఎవరులేని సమయంలోనే అధికారులు యంత్రాలతో ఇళ్లను నేలమట్టం చేశారని బాధితులు వాపోయారు. దాంతో ఆగ్రహించిన బుధవారంపేట గ్రామస్తులు మంథనిఉపెద్దపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. సొంత పట్టా భూముల్లో ఇండ్లు నిర్మించుకుంటే ఎలా అక్రమమవుతాయి? నోటీసులు లేకుండా కూల్చివేతకు ఎవరు అనుమతి ఇచ్చారు?' అంటూ బాధితులు అధికారులను ప్రశ్నించారు.జిల్లా కలెక్టర్ స్వయంగా అక్కడే ఉండి కూల్చివేతకు ఆదేశాలు ఇచ్చారని ఆరోపిస్తూ, కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేవరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించారు.ధర్నా కారణంగా మంథనిఉపెద్దపల్లి ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న గోదావరిఖని వన్, టూ టౌన్ సీఐలు, ఎస్సైలు శ్రీనివాస్, దివ్యతోపాటు స్పెషల్ పార్టీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులతో చర్చలు జరిపారు.అయినప్పటికీ బాధితులు తమ ఆందోళనను విరమించేందుకు ససేమిరా అన్నారు.తదనంతరం గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను శాంతింపజేస్తూ సానుకూలంగా చర్చలు జరిపారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీస్కుళ్లి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు. అయితే నోటీసులు లేకుండా, బాధితులకు సమాచారం ఇవ్వకుండా జరిగిన కూల్చివేతపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ

**టి మీడియా ,జనవరి 6 , హైదరాబాద్ బ్యూరో :**

ఈముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ..: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాశారు.. వరంగల్ కోట భూములను ఎ ఎస్ ఐ కి చెందినవిగా గుర్తిస్తూ రెవెన్యూ రికార్డులను సవరించాలని లేఖలో పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే తొలగించాలని కోరారు. ఆక్రమణదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వారసత్వ సంపద పరిరక్షణలో ఎ ఎస్ ఐ కి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని.. 250 ఏళ్లపాటు కాకతీయుల రాజధానిగా విరాజిల్లిన వరంగల్ కోట, మన చారిత్రక వైభవానికి, శౌర్యపరాక్రమాలకునిదర్శనమన్నారు.కోట రక్షణ కోసం నిర్మించిన 7 ప్రాకారాలలో ప్రస్తుతం 3 మాత్రమే మిగిలి ఉన్నాయి. మిగిలిన భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. "స్థానికులు కోట భూములను ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించారని, ప్రైవేట్ వ్యక్తులు మట్టి గోడలను సైతం ధ్వంసం చేస్తున్నారని ఏఎస్ఐ గుర్తించింది. రెవెన్యూ రికార్డులలో ఈ భూములు 'ప్రభుత్వ భూమి'గా ఉన్నాయని, వాటిని 'భారత పురావస్తుశాఖ భూములుగా మార్చకపోవడం వల్ల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవడం కష్టమవుతోంది.. ఆక్రమణలను తొలగించాలని ాూ× అధికారులు పలుమార్లు నోటీసులు ఇచ్చారు. అలాగే 2022-2025 సంవత్సరాల్లో జిల్లా కలెక్టరుకు లేఖలు రాసినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు." అని లేఖలో పేర్కొన్నారు.



## విద్యార్థిని దారుణంగా కొట్టి చంపిన మైనర్లు

**టి మీడియా ,జనవరి 6 , ఢిల్లీబ్యూరో :**

దేశ రాజధాని ఢిల్లీలో మరో దారుణ ఘటన జరిగింది. 11వ తరగతి చదువుతున్న 17 ఏళ్ల విద్యార్థిని కొందరు స్థానిక మైనర్లు కొట్టి చంపారు. ఈ ఘటన సోమవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో జరిగింది. మృతుడిని ఢిల్లీలోని త్రిలోక పురి, ఇంద్రా క్యాంప్ ప్రాంతానికి చెందిన మోహిత్ గా గుర్తించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోహిత్ కు కొంత కాలం నుంచి అదే ప్రాంతానికి చెందిన మరో మైనర్ యువకుడితో గొడవలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో సోమవారం సాయంత్రం మోహిత్ తన స్నేహితులతో ఉండగా, ప్రత్యర్థి యువకుడికి, అతడి స్నేహితులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఇది వారి మధ్య ఘర్షణకు దారితీసింది. నిందితుడు, అతడి స్నేహితులు మోహిత్ ను చుట్టుముట్టి, దాడి చేశారు. దారుణంగా కొట్టారు. వెంటనే మోహిత్ కిందపడిపోయాడు. అయినప్పటికీ అతడిపై దాడి చేస్తూనే ఉన్నారు. స్థానికంగా కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించగా.. వారిపై కూడా నిందితులు దాడి చేశారు. ఈ ఘటనలో మోహిత్ అక్కడే స్పృహ తప్పిపడిపోయాడు.వెంటనే మోహిత్ ను అతడి స్నేహితులు, కుటుంబ సభ్యులు ఎల్బీఎస్ ఆస్పత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం గురు తేగ్ బహదూర్ హాస్పిటల్కు తరలించారు. అయితే, తీవ్ర గాయాలైన మోహిత్ అక్కడ చికిత్స పొందుతూ అర్ధరాత్రి మరణించాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులైన ఆరుగురు మైనర్లను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

- **ఎస్ఐ బి.నాగన్న**

**టీ మీడియా, జనవరి 6 ,దేవరకద్ర:**

చైనా మాంజాను ఎట్టి పరిస్థితుల్లో కూడా విక్రయించొద్దని వ్యాపారస్తును ఆదేశించిన దేవరకద్ర ఎస్సై బి నాగన్న. పోలీసు పై అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం రోజు దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో గాలిపటాలు అమ్మే వివిధ షాపులను తనిఖీ చేయడం జరిగిందని, అదేవిధంగా గాలిపటాలు అమ్మే వ్యాపారస్తులు ఎవరు కూడా చైనా మాంజాను విక్రయించొద్దని సూచించామని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా పిల్లలు, పెద్దలు సంతోషంగా గాలిపటాలు ఎగరేసుకోవాలని, కానీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చైనా మాంజ వల్ల ప్రజల గొంతులు కోసుకొని పోయి ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుందని, పక్షులు, మూగజీవాలు కూడా ప్రమాదానికి గురై చనిపోతున్నాయని, అందువల్ల చైనా మాంజ విక్రయించడం నిషేధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభాస్ హారర్ ఫాంటసీ హంగామా

- **సంక్రాంతికి ది రాజాసాబ్ సిద్ధం**

**టి మీడియా ,జనవరి 6 , హైదరాబాద్ బ్యూరో :**

పాన్ ఇండియా సినిమాల హవా కొనసాగుతున్న ఈ తరుణంలో, భారీ కథలు,భారీ నిడివి ఉన్న సినిమాలు ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా మారాయి. ఈ ట్రెండ్‌కు కేరాఫ్ అడ్రెస్‌గా మారారు రెబల్ స్టార్ ప్రభాస్. 'బాహుబలి' తర్వాత ఆయన చేసిన ప్రతి సినిమా కూడా ప్రేక్షకులను ఒక కొత్త ప్రపంచంలోకి తీస్కుళ్లే ప్రయత్నమే చేసింది. ఇప్పుడు అదే కోవలో ప్రభాస్ అభిమానులను థియేటర్లకు తీసుకురావడానికి సిద్ధమవుతోంది 'ది రాజాసాబ్. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్‌ఉఫాంటసీ థ్రిల్లర్‌ను 2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారు. ఇప్పటికే షఊటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్న ఈ సినిమా తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుని మరింత హాట్ టాపిక్‌గా మారింది.తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నిడివి 3 గంటల 9 నిమిషాలుగా ఖరారైంది. కథకు అవసరమైన ప్రతి సన్నివేశాన్ని ఎక్కడా రాజీ పడకుండా తెరక్కించారనే టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. అయితే సెన్సార్ బోర్డు కొన్ని సన్నివేశాలపై జాగ్రత్తలు సూచించింది. ముఖ్యంగా ఒక హింసాత్మక సీన్‌లో మార్పులు చేయాలని సూచించగా, చిత్ర బృందం వెంటనే వాటిని అమలు చేసింది. అన్ని మార్పుల అనంతరం సినిమాకు ఖూ16ం సర్టిఫైట్ మంజూరు కావడం విశేషం. అంటే 16 ఏళ్లు దాటినవారు స్వేచ్ఛగా చూడొచ్చు, చిన్నవాళ్లు మాత్రం తల్లిదండ్రుల పర్యవేక్షణలో చూడాల్సి ఉంటుంది. ఇక రిలీజ్ ప్లాన్ విషయానికి వస్తే.. సినిమాకు ముందుగానే భారీ ఎత్తున ప్రీమియర్ షోలను నిర్వహించాలని మేకర్స్ భావిస్తున్నారు. జనవరి 8 రాత్రే స్పెషల్ ప్రీమియర్స్ ప్లాన్ చేస్తుండగా, తెలంగాణలో ఉదయం 4 గంటల షోకు కూడా అనుమతి కోరారు.అంతేకాదు, టికెట్ ధరల పెంపుపై కూడా ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. సింగిల్ స్క్రీన్‌లలో రూ.800 వరకు, మల్టీప్లెక్స్‌లలో రూ.1000 వరకు టికెట్ ధరలు నిర్ణయించేందుకు అనుమతి కోరినట్లు సమాచారం. దీనిపై అధికారిక నిర్ణయం వెలువడితే వెంటనే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యే అవకాశముంది. ఈ సినిమాలో ప్రభాస్‌ను పూర్తిగా కొత్త అవతారంలో చూపించబోతున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఆయనకు జంటలుగా మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ నటిస్తుండగా, కీలక ప్రతినాయకుడి పాత్రలో సంజయ్ దత్ కనిపించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు తమన్ అందించిన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలంగా నిలవనున్నాయని అంటున్నారు.



## యాగంటికి పెరుగుతున్న ఆదాయం

**(మొదటిపేజీ తరువాయి...)**

అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఆ దిశగా పాలకమండలి దృష్టి సారించాలి.

**8 నెలల్లో రూ. 4 కోట్ల ఆదాయం :** ఈ ఆలయానికి చారిత్రక నేపథ్యం ఉండటంతో ఇక్కడకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. కేవలం భక్తుల ద్వారానే ఏటా రూ. కోటికిపైగా ఆదాయం సమకూరుతోందని ఆలయ అధికారులు తెలుపుతున్నారు. గత ఎనిమిది నెలల్లో రూ.4 కోట్ల ఆదాయం వచ్చింది. దండిగా ఆదాయం వస్తున్నా క్షేత్రంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదు. భక్తులు రాత్రివేళల్లో బస చేయడానికి దేవాలయానికి సంబంధించి వసతి గృహాలు లేవు. ఆలయ సమీపంలో పర్యాటక శాఖకు చెందిన కాటేజీలు మాత్రమే ఉన్నాయి. ఇందులో అద్దెలు ఎక్కువగా ఉండటంతో భక్తులకు భారంగా మారింది.

**స్పందించని పురావస్తుశాఖ - కొరవడిన అభివృద్ధి :** పురాతన ఆలయం కావడంతో పురావస్తుశాఖ పర్యవేక్షిస్తోంది. ఆలయ నిర్వహణను దేవాదాయశాఖ నిర్వర్తిస్తోంది. క్షేత్రంలో ఎలాంటి అభివృద్ధి పని చేయాలన్నా పురావస్తుశాఖ అధికారులు మెలిక పెడుతున్నారు. ప్రసాదం తయారీ షెడ్డు, శుద్ధజల కేంద్రం, ఎక్స్‌లేటర్ తదితర పనులు చేపట్టాలని గత సెప్టెంబరులో పురావస్తుశాఖకు ప్రతిపాదనలు పంపినా స్పందించలేదని ఆలయాధికారులు వాపోతున్నారు. క్షేత్రంలో నూతన వసతిగృహాలు, నిత్యాన్నదాన సత్రాలు, సీసీ రహదారులు, భక్తుల వరసల నిర్మాణాలు, వాహనాల పార్కింగ్, కోనేరు పరిసరాల్లో జంగిల్ క్లియరెన్సు, చరవాణి టవర్ ఏర్పాటు తదితర విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీస్కుళ్లామని ఆలయాధికారి పాండురంగారెడ్డి తెలిపారు.

**ఆలయ ప్రాంగణంలో భక్తులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలివే :** కోవెలలో తాగునీటి వసతి లేదు. స్థానికంగా వసతి గృహాలు లేకపోవడంతో భక్తులు ప్రైవేటు అతిథి గృహాలను ఆశ్రయిస్తున్నారు. కార్తికమాసం, శివరాత్రి ఉత్సవాలకు పెద్దసంఖ్యలో వాహనాల్లో భక్తులు వస్తుంటారు. వాహనాల పార్కింగ్‌కు స్థలం లేకుండాపోయింది. ప్రైవేటు స్థలంలో నిలుపుతున్నారు. గర్భగుడి మరమ్మతులకు గురికావడంతో వర్షాకాలంలో కారుతోంది.

**ఆదాయం :** గత ఎనిమిది నెలల్లో ఆలయ ఆదాయం రూ.4 కోట్లు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు రూ.1.62 కోట్లు అయినట్లు వివరిస్తున్నారు. ఆలయానికి సంబంధించిన బ్యాంకు బ్యాలెన్సు రూ.98 లక్షలుగా ఉన్నట్లు సమాచారం. భక్తుల సంఖ్య రోజుకు 1,500 (వారాంతంలో 5 వేల మంది) గా ఉంటున్నట్లు ఆలయ సిబ్బంది వెల్లడించారు.

## మత్స్యకారులకు అవేర్నెస్ ప్రోగ్రాం

**టీ మీడియా, జనవరి 6,చిన్నంబావి:**

చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కృష్ణానది పరివాహక ప్రాంతాలలో మత్స్యకారులకు అవేర్నెస్ ప్రోగ్రాం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఎస్సై ఏ నాగరాజు మాట్లాడుతూ బాల కార్మికులను పనిలో పెట్టుకోకూడదు అని వివరించడం జరిగింది. ఎవరైనా బాల కార్మికులతో వెట్టి చాకిరీ, పనులు చేయిస్తే వారిపైన బాల కార్మికుల నిర్మూలన చట్టం క్రింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించడం జరిగింది. అనంతరం కృష్ణానది పరివాహక ప్రాంతాలలో నిషేధిత అలివి వలలతో చేపల వేట చేయకూడదని సూచించారు. అలివి వలలతో చేపల వేట చేసినట్టు సమాచారం వస్తే వారిపైన ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా చాపల వేటకు వెళ్లే మత్స్యకారులు కృష్ణానది పరివాహక ప్రాంతాలలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేయడం జరిగింది.



## ఇద్దరు చిన్నారుల హత్య

- **తండ్రి ఆత్మహత్యాయత్నం**

**టి మీడియా ,జనవరి 6 , నారాయణపేట :**

నారాయణపేట జిల్లా మరికల్ మండలం తేలేరు గ్రామంలో చోటుచేసుకున్న అమానవీయ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. కన్నతండ్రే తన ఇద్దరు చిన్నారుల ప్రాణాలు తీసిన ఈ విషాద సంఘటన గ్రామాన్ని శోకసంద్రంలో ముంచింది.గ్రామస్తుల కథనం ప్రకారం.. శివరాం అనే వ్యక్తి తన పిల్లలు రిత్విక్, చైతన్యలు అనారోగ్యంతో ఉన్నారని చెప్పి అర్ధరాత్రి ఇంటి నుంచి బయటకు తీస్కుళ్లాడు. ఆసుపత్రికి తీస్కుళ్తున్నానని నమ్మించిన శివరాం, వారిని పొలాల వద్దకు తీస్కుళ్లి అక్కడే ఉరివేసి హత్య చేసినట్లు సమాచారం. అనంతరం చిన్నారుల మృతదేహాలను సమీప కాలువలో పడేశాడు.ఈ ఘోరానికి పాల్పడిన అనంతరం శివరాం పురుగుల మందు తాగి, ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకుని ఆత్మహత్యకు యత్నించాడు. అతడి పరిస్థితి విషమంగా మారడంతో స్థానికులు గుర్తించి వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది.ఇటీవల శివరాంకు భార్యతో విడాకులు జరిగినట్లు సమాచారం. కుటుంబ కలహాలు, మానసిక ఒత్తిడే ఈ దారుణానికి కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.ఈ అమానవీయ ఘటనతో తేలేరు గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. చిన్నారుల మృతి ప్రతి హృదయాన్ని కలిచివేస్తుండగా, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.



## సర్పంచులు సన్మానించిన ఉపాధ్యాయులు

**టీ మీడియా జనవరి 06, టేక్మాల్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ అచ్చన్న పల్లి గ్రామ సర్పంచ్ సాయ గౌడు నూతన గ్రామ పంచాయతీ ఎన్నికలు సర్పంచిగా గెలుపొందడం మాకు చాలా సంతోషంగా ఉందని ఇలాంటి నాయకులు ఉంటే గ్రామాలు బాగుంటాయని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అన్నారు, అందులో భాగంగా మా పాఠశాల తరఫున సాయి సర్పంచ్ సాయగాడును, ఉప సర్పంచ్ మడ్డే విజయ, ల ను సన్మానం చేయడం జరిగింది అని తెలిపారు, సర్పంచ్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన గ్రామ పెద్దలకు రుణపడి ఉంటానని, పాఠశాలలో ఏ ఇబ్బంది వచ్చిన వెంటనే తీరుస్తానని తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఈత.. కారాదు కడుపు కోత

- పేరెంట్స్‌కి పోలీసులు కీలక సూచనలు

**టి మీడియా ,జనవరి 6 , హైదరాబాద్ బ్యూరో :**

ఇటీవల కాలంలో చిన్న పిల్లలు స్విమ్మింగ్ పూల్‌లలో పడి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్న విషాదకర ఘటనలు కలచివేస్తున్నాయని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. చిన్న పాటి నిర్లక్ష్యం కారణంగా కన్నవారికి కడుపు కొత్త మిగిలిస్తున్నారన్నారు.. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులకు కీలక సూచనలు చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రకటన ప్రకారం.. కుటుంబ సభ్యుల మధ్య సరైన సమన్వయం లేకపోవడం, అపార్ట్మెంట్ ప్రాంగణాల్లో తగిన భద్రతా ఏర్పాట్లు లేకపోవడం, పూల్ పర్యవేక్షణలో లోపించడం వంటి అంశాలు ఈ ఘటనలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారవచ్చని ఈ సంఘటనలు మనకు స్పష్టం చేస్తున్నాయి. పిల్లల భద్రత ఒక్కరి బాధ్యత, కుటుంబం, అపార్ట్మెంట్ మేనేజ్‌మెంట్, సమాజం అందరూ కలిసి తీసుకోవాల్సిన సమిష్టి బాధ్యత. పర్యవేక్షణ, స్పష్టమైన భద్రతా నియమాలు, ముందస్తు జాగ్రత్తలతో ఇలాంటి విషాదాలను నివారించవచ్చు.రెండో పెళ్లి చేసుకోబోతున్న 'గబ్బర్ణ.. ఎవరీ సోఫీ షైన్!ఇటీవల మూడేళ్ల బాలుడు ఆడుకుంటూ వెళ్లి స్విమ్మింగ్ పూల్‌లో పడి మృతి చెందిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుందని సైబరాబాద్ పోలీసుల వెల్లడించారు. బాలుడి తాత వాకింగ్ కోసం మనవడిని తీసుకొని భవనం కిందికి వచ్చారు. ఆయన చుట్టు పక్కల ప్రాంతంలో వాకింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో బాలుడు ఆడుకుంటూ వెళ్లి స్విమ్మింగ్ పూల్‌లో పడిపోయాడు. కొద్దిసేపటి తర్వాత మనవడు కనిపించకపోవడంతో స్విమ్మింగ్ పూల్‌లో వెతికారు. బాలుడు అందులో విగతజీవిగా



కనిపించాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా బాలుడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కేపీహెచ్‌బీ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. దీంతో చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ పోలీసు సూచనలు చేశారు.

**భద్రతా సూచనలు**

1. స్విమ్మింగ్ పూల్ చుట్టూ భద్రతా కంచె లేదా గేట్లు ఏర్పాటు చేయాలి. గేట్లకు తాళాలు తప్పక పెట్టాలి. 2. నిపుణులైన లైఫ్ గార్డ్ లేదా శిక్షణ పొందిన భద్రతా సిబ్బంది ఉన్నప్పుడు మాత్రమే పూల్ ఉపయోగించాలి. 3. చిన్నపిల్లలను ఎల్లప్పుడూ పెద్దవారి పర్యవేక్షణలో ఉంచాలి. 4. రాత్రి లేదా ఒంటరిగా స్విమ్ చేయకూడదు. 5. పూల్ చుట్టూ పరుగులు, ఆటలు వద్దు. నీటిలో జారి పడే ప్రమాదం ఉంది. 6. పూల్ పరిసరాల్లో సీసీ కెమెరాలు, సరైన లైటింగ్ ఉండేలా చూడాలి. 7. లోతును సూచించే మార్కింగ్‌లు స్పష్టంగా ఉండాలి. 8. ఫ్లోట్స్, రాప్స్, రైలింగ్స్ అందుబాటులో ఉంచాలి. 9. చిన్నపిల్లల కోసం తక్కువ లోతు ప్రాంతాలు ఉండేలా ఏర్పాటు చేయాలి. 10. పూల్‌లో ఎల్లప్పుడూ లైఫ్ గార్డ్ లేదా సూపర్వైజర్ ఉండాలి. అత్యవసర సౌకర్యాలు: 1. ముందస్తుగా ఫస్ట్ ఎయిడ్ కిట్ సిద్ధంగా ఉంచుకోవాలి. 2. లైఫ్ జాకెట్లు, గాలి నింపిన రింగులు, ఇతర రక్షణ పరికరాలు సిద్ధంగా ఉంచుకోవడం మంచిది. 3. ఎమర్జెన్సీ ఎగ్జిట్, సేఫ్టీ రూట్స్ స్పష్టంగా ఉండేలా చూడాలి. నీటి నాణ్యత, నిర్వహణ: 1. నీరు శుభ్రంగా ఉందో, క్లోరిన్ తగినంత ఉందో ఎల్లప్పుడూ తనిఖీ చేయాలి. 2. నీరు మురికిగా లేదా పరిశుభ్రత లేకపోతే వినియోగం నిలిపివేయాలి. 3. భద్రతా లోపాలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే యాజమాన్యం చర్యలు తీసుకోవాలి. 4. పూల్ నిర్వహణ నిబంధనలను నివాసితులు , అతిథులకు తెలియజేయాలి. ?జాగ్రత్తలు తప్పనిసరి: 1. పూల్ లోకి జంప్ చేసేముందు లోతు, పరిస్థితిని పరిశీలించాలి. 2. ప్రవేశించే ముందు షవర్ చేయాలిబీ పూర్తి చేసిన తర్వాత స్నానం చేయాలి. 3. ప్రత్యేక స్విమ్మింగ్ దుస్తులు ధరించాలి. 4. కళ్ళ రక్షణ కోసం గాగుల్స్ ధరించాలి, క్లోరిన్ వల్ల ఇబ్బంది తలెత్తకుండా. 5. వేగంగా : స్విమ్ చేయకూడదుబీ ప్రతి 15 నిమిషాలకు విరామం తీసుకోవాలి. 6. వాతావరణ పరిస్థితులను పరిశీలించాలిబీ వర్షం లేదా చలి ఎక్కువ సమయంలో ఈత వద్దు. కొత్తగా ఈత నేర్చుకునే వారు ఎల్లప్పుడూ నిపుణుల పర్యవేక్షణలో ఉండాలి. 7. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలను వెంటనే పోలీస్/సిబ్బందికి తెలియజేయాలి.



# బీఆర్ఎస్ పోరుబాట

- జూరాల ప్రాజెక్టును సందర్శన

**టీ మీడియా, జనవరి 6, ఆత్మకూర్:**

వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని జూరాల ప్రాజెక్టును సందర్శించిన మాజీ మంత్రులు.మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం జూరాల నుండి శ్రీశైలంకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను ఎందుకు మార్చారు అంటున్నారు.ఎందుకు మార్చినమో ప్రజలకు చెప్పినం, జూరాల ప్రాజెక్టును 19 టిఎంసి ల నుండి 11 కి తగ్గించి 9 కి కాంగ్రెస్ కట్టిందని, జూరాల ప్రాజెక్టు లో నీటి నిల్వ తక్కువగా ఉంటుంది కాబట్టి జూరాల వద్ద పాలమూరు రంగారెడ్డి చేపడితే ఎక్కువ ముంపు ఉండేదని, ఆనాడు ఇంజినీర్ లతో ఆలోచించి ప్రాజెక్ట్ సోర్స్ మార్చిమనిడెబ్బై టీఎంసీ ల నీళ్ళు జూరాల నుండి ఎలా తీస్తుళతాం, దీనిపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికి ప్రాజెక్ట్ సందర్శన చేపట్టామని శ్రీశైలం వద్ద ఫిబ్రవరి,మార్చి వరకు నీటిని ఎత్తిపోయచ్చు.కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని వాపోయారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం వృధా, ప్రజాధనం వృధా అవుతుందని, ఇప్పటికే మక్తల్ లో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.ఐదు వేల కోట్లు ఖర్చు పెడితే పాలమూరు ప్రాజెక్టు కింద నీళ్లు ఇవ్వొచ్చు. కేసీఆర్ గొప్పగా ప్రాజెక్ట్ డిజైన్ చేశారని మంత్రులు అన్నారు. మంత్రి, ముఖ్యమంత్రి ఇద్దరు అవగాహన లేకుండా ఉన్నారని, జిల్లా నుండి ముఖ్యమంత్రి ఉన్నా ఉపయోగం లేదనికాంగ్రెస్ మంత్రులు ప్రాజెక్టు ల మీద దుష్ప్రచారం చేస్తున్నారు.బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోపే పాలమూరు రంగారెడ్డి నుండి మేము నీళ్ళు ఇస్తుంటిమిసీఎం,ఇరిగేషన్ మంత్రి డైలాగ్ లు కొట్టుడు కాదు ప్రాజెక్టు పూర్తి చేయాలి..ప్రాజెక్టు పూర్తి చేయకపోతే జిల్లా ప్రజల తరుపున పెద్దఎత్తున ఉద్యమం చేపడతాం అని మంత్రులు ఎమ్మెల్యేలు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులుడా.సి.లక్ష్మరెడ్డి ,నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ ,ఎమ్మెల్యే విజయుడు ,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు చిట్టెం రామ్మోహన్ రెడ్డి,నరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి,మర్రి జనార్ధన్ రెడ్డి,అంజయ్య యాదవ్ ,గద్వాల బీఆర్ఎస్ ఇన్ ఛార్జ్ హనుమంతు నాయుడు ఆత్మకూరు అమరచింత మండల నేతలు తదితర నేతలు పాల్గొన్నారు.



## స్టేషన్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన జిల్లా ఎస్పీ

**టీ మీడియా, డిసెంబర్ 6, ఆత్మకూరు :**

వనపర్తి జిల్లాలో పోలీస్ మౌలిక వసతుల బలోపేతానికి కీలక అడుగు వేస్తూ, జిల్లా ఎస్పీ శ్రీమతి సునీత రెడ్డి, ఐపీఎస్., అమరచింత పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణం కొరకు పోలీస్ స్టేషన్‌కు అనువైన, విస్తారమైన ప్రభుత్వ భూమిని గుర్తించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.అమరచింత పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం కోసం సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయాలని, సంబంధిత ఎమ్మార్వో ద్వారా వెంటనే సర్వే నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

స్థల విస్తీర్ణం, రహదారి అనుసంధానం, ప్రజలకు సులభంగా చేరుకునే విధానం, భవిష్యత్తులో భవన విస్తరణకు అవకాశం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని సర్వే నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నూతన పోలీస్ స్టేషన్ భవనం ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించచేందుకు వీలుగా. కార్యాలయ విభాగాలు, వాహనాల పార్కింగ్, సిబ్బంది వసతులు, భద్రతా ఏర్పాట్లు అన్నీ ఒకే ప్రాంగణంలో సక్రమంగా నిర్మాణం చేపట్టేందుకు వీలుగా స్థల సేకరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్టేషన్ అంటే కేవలం ఇటుకలు, సిమెంట్ కాదొ అది ప్రజల నమ్మకానికి ప్రతీక. అందుకే భవిష్యత్తు అవసరాలను ముందే అంచనా వేసి, విస్తారమైన ప్రభుత్వ స్థలంలో నాణ్యమైన నిర్మాణం చేపట్టి ప్రజల భద్రతకు బలమైన మౌలిక వసతులే పునాది వేయాలని. ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, స్వాతి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చైనా మాంజ అమ్మితే కఠిన శిక్షలు

**టీ మీడియా, డిసెంబర్ 6, ఆత్మకూరు :**



చైనా మాంజా వల్ల పక్షులు చిన్నపిల్లలు ఎవరైతే బైకుపై వెళ్లేవారు వారి శరీర భాగాలు కట్ చేసుకునే పరిస్థితిలో ఏర్పడుతుంది ఈ చైనా మాంజా ఏందీ అంటే ప్లాస్టిక్ తో తయారవుతుంది కాబట్టి ఎన్విరాన్మెంట్ కి కూడా ప్రాబ్లం క్రియేట్ చేస్తుంది. అలాగే ప్రజలకు కూడా ఇబ్బంది కలగజేస్తుంది కొంతమంది షాప్ కీపర్లు దీన్ని దొంగ చాటున ఎక్కువ రేటుకు అమ్ముతుంటారు ఇది ఆల్రెడీ బహిష్కరించబడిన వస్తువు,అయితే ఇక్కడ గుర్తించాల్సిన విషయము ఏమిటి అంటే వినియోగదారుడు ఉన్నప్పుడు అమ్మే వారు కూడా వస్తారు దయచేసి ప్రజలు అందరూ చైనా మాంజానే బహిష్కరిస్తారని ఈ చైనా మాంజకు దూరంగా ఉంటారని ఎవరైతే మీ ప్రాంతంలో చైనా మాంజాను అమ్మినట్లయితే సంబంధిత పోలీసు అధికారులకు లేదా డైల్ 100కు కాల్ చేసి సమాచారాన్ని ఇస్తారని ఆశిస్తున్నాము అలాగే చిన్నపిల్లలు బిల్డింగ్స్ పై ఎగర వేసేటప్పుడు పేరెంట్స్ వారిని కనిపెట్టుకొని ఉంటారని ఆశిస్తున్నాము ఈ సంక్రాంతిని అందరము శుభప్రదంగా జరుపు కోవాలని ఆత్మకూరు ఎస్సై జయన్న తెలిపారు.

## తహసీల్దార్‌కు మాతృవియోగం

**టీ మీడియా,జనవర06, ఎండపల్లి:**

మండల తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ మాతృమూర్తి, భాగ్యలక్ష్మ (62) అనారోగ్య కారణాల వల్ల కన్నుమూశారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ విషాద వార్త తెలియగానే డీజేఫ్ యూనియన్ పాత్రికేయులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.మృతి చెందిన భాగ్యలక్ష్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.అలాగే, తహసీల్దార్ అనిల్ కుమార్ కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఇవ్వాలని సంతాపం వ్యక్తం చేశారు.



# అక్రమ నిర్మాణాలకు ఇక హెచ్ఎండీఏ చెక్

- రంగంలోకి ఎన్‌ఫోర్స్‌మెంట్

**టి మీడియా ,జనవరి 6 , హైదరాబాద్ బ్యూరో :**

మహానగర శివార్లలో పెచ్చుమీరుతున్న అక్రమ కట్టడాలకు ఇప్పటికైనా అడ్డుకట్ట పడుతుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇప్పటివరకు మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పరిధిలో ఉన్న శివారు ప్రాంతాల్లోని 27 స్థానిక సంస్థలు ప్రస్తుతం గ్రేటర్? పరిధిలో విలీనమవడంతో అక్రమ నిర్మాణాలపై ఇప్పుడు నిఘాకు మరింత అవకాశం పెరుగుతుంది. ఇందుకు ముఖ్య కారణం గ్రేటర్? మున్సిపల్? కార్పొరేషన్?కు ప్రత్యేక ఎన్?ఫోర్సుమెంట్? విభాగం ఉండటం వల్లే.




**అధికారం లేకపోవడం ఒక కారణం**

శివారులో ఎప్పటికప్పుడు ఇలాంటి వాటిని కూల్చివేయడంతో పాటు చట్టపరంగా కేసులు నమోదు చేయవచ్చు. కానీ మొన్నటివరకు ఆయా ప్రాంతాలన్నీ హెచ్?ఎండీఏ పరిధిలో ఉండటంతో అక్రమ నిర్మాణాలపై చూసీచూడనట్లుగా వదిలేసింది. ఇలా నేరుగా చర్యలు తీసుకునే అధికారం లేకపోవడం కూడా ఓ కారణం.

**వారి సాయంతో కూల్చివేతలు**

తొలి స్థానిక మున్సిపల్? లేదంటే కార్పొరేషన్? అధికారులకు ఫిర్యాదు చేసి వారి సాయంతో కూల్చివేతలు చేపట్టాలి. గుర్తించిన వాటిలో కొన్నింటిని కూల్చేసినా తర్వాత పరిస్థితి షరా మామూలైంది. మణికొండ, శంషాబాద్?, మొయినాబాద్?, శామీర్?పేట, మేడ్చల్?, మియాపూర్? ప్రాంతాల్లో అక్రమంగా భారీ భవంతులు నిర్మించారు. ఇటీవల కాలంలో శంషాబాద్?లోని హెచ్?ఎండీఏ భూమిలో 50 ఎకరాల్లో ఓ వ్యక్తి నిర్మాణాలు చేపట్టి ఆ తర్వాత నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. అందులో ఈతకొలనూ ఏర్పాటు చేశాడు. ఆయన చేసిన పనికి సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడాల్సి వచ్చింది. అవి నకిలీ పత్రాలుగా తేలడంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

**గుర్తించిన భవనాల జాబితా ఎక్కడ**

మూడేళ్ల క్రితం హెచ్?ఎండీఏ పరిధిలో 600కు పైగా అక్రమ నిర్మాణాలు గుర్తించారు. ఇక్కడ యజమానులు జీప్లస్? 5 అంతస్తులు వరకు అనుమతులు తీసుకొని ఏడు నుంచి పది అంతస్తుల వరకు నిర్మించారు. వాటిల్లో 200 భారీ నిర్మాణాలను హెచ్?ఎండీఏ పాక్షకంగా కూల్చేసింది. పూర్తిగా నేలమట్టం చేయడం కుదరడం లేదు. దీంతో మరోసారి వాటిపై నిర్మాణాలు చేస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలు నిర్మిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక మున్సిపల్? అధికారులను హెచ్?ఎండీఏ కమిషనర్? హెచ్చరించారు. మిగతా 400 భవనాలపై విడతల వారీగా చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఇక్కడ ఏళ్లు గడుస్తున్నా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. రాజకీయపరమైన ఒత్తిళ్లతో ఆ జాబితాను అటక్కించారనే విమర్శలు ఉన్నాయి. ఇలా చేయడంతో పాక్షకంగా కూల్చిన భవనాలకు యజమానులు మరమ్మతులు చేసి మళ్లీ భారీ భవణాలు కట్టేశారు. దీంతో ఇటీవల గ్రేటర్? కిందకు శివారు స్థానిక సంస్థలన్నీ చేరడంతో అక్రమ నిర్మాణాలపై ఇక నుంచి పూర్తి స్థాయిలో నిఘా ఉంటుందని భావిస్తున్నారు.

**భవనాలు వెలిస్తే వారే బాధ్యులు**

కూల్చివేసిన భవనాలు తిరిగి నిర్మిస్తే స్థానిక మున్సిపల్? అధికారులను బాధ్యులను చేయాలని హెచ్?ఎండీఏ భావిస్తోంది. దానికి సంబంధిత కమిషనర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నారు. అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటుంది. ఇలా జరగడానికి అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ లేకపోవడం ఇందుకు ప్రధాన కారణం. అయితే పంచాయతీల్లో 300 చదరపు మీటర్లలో జీప్లస్? 2 నిర్మాణాలు, మున్సిపల్?, కార్పొరేషన్లలో 1000 చదరపు మీటర్లలో జీప్లస్? 5 వరకు, ఆపైన నిర్మాణాలు చేస్తే హెచ్?ఎండీఏకు అనుమతులు జారీ చేసే అధికారం ఉంది. చాలా మంది పంచాయతీల నుంచి అనుమతులు పొంది జీప్లస్? 5, ఆపైనే భవనాలు నిర్మిస్తున్నారు. మరి కొంతమంది అనుమతులు తీసుకోవడం లేదు. కొందరు చేయి తడిపి వారి పని చేయించుకుంటున్నారు. దీంతో సంబంధిత విభాగాల నుంచి అనుమతులు లేకుండా భవనాలను నిర్మించవద్దని, అలాంటివి కొనుగోలు చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు.

# అసెంబ్లీ గౌరవ సభలా లేదు

- కౌరవ సభ లా ఉంది కేటీఆర్

**టి మీడియా ,జనవరి 6 , వరంగల్ :**

వరంగల్ జిల్లా జనగామ వేదికగా జరిగిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ తన ప్రసంగంతో రాజకీయ వాతావరణాన్ని ఒక్కసారిగా వేడెక్కించారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు సిద్ధాంతాన్ని గుర్తు చేస్తూ, "కాలం వచ్చినప్పుడు కసిదీర కాటేయాలే" అనే మాటకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన ఉద్ఘాటించారు. పార్టీలో ఎటువంటి కీలక పాత్ర లేకపోయినా, కేవలం గౌరవంతో కడియం శ్రీహరిని ఉప ముఖ్యమంత్రిని చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, కానీ ఆయన తన కుమార్తె రాజకీయ భవిష్యత్తు కోసం ద్రోహం చేసి రేవంత్ రెడ్డి చెంతకు చేరారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత స్థాయిలో తీవ్ర విమర్శలు చేస్తూ, ఆయనకు కనీస భౌగోళిక అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్టు గోదావరిపై ఉందో, కృష్ణాపై ఉందో తెలియని పరిస్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని, బక్రా నంగల్ ప్రాజెక్టు ఎక్కడ ఉందో కూడా తెలియనివాడు రాష్ట్రాన్ని పాలిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత రెండేళ్ల పాలనలో సిగ్గులేని మాటలు, రోత కోతలు



తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌ను ఉరితీయాలని అనడంపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చినందుకు కేసీఆర్‌ను ఉరి వేస్తావా?" అని ప్రశ్నిస్తూ, 70 లక్షల మంది రైతులను మోసం చేసిన రాహుల్ గాంధీని ఉరితీయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ఒక లీడర్ కాదని, కేవలం 'రీడర్ణ అని, ఇక్కడి నాయకులు ఏమి రాసిస్తే అది చదవడమే ఆయన పని అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లో సీనియర్లను తొక్కేసి, అడ్డదారిలో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి, అసెంబ్లీలో , బయటా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు.చివరకు తన గన్‌మెన్‌పై కూడా చేయి చేసుకునే స్థాయికి ముఖ్యమంత్రి దిగజారారని, ఆయన పరిస్థితి చూస్తుంటే పిచ్చి పట్టినట్లు ఉందని, రేవంత్ రెడ్డి భార్య గీతమ్మ ఆయన్ను కట్టేయాలని, లేకపోతే ఎవరినైనా కరిచే ప్రమాదం ఉందని సెటైర్లు వేశారు. తాను చదువుకున్న వ్యక్తిని అని, రేవంత్ రెడ్డి హవాలా తిరుగుడు తిరిగిన వ్యక్తని ఎద్దేవా చేస్తూ, భవిష్యత్తులో ఆయన మనవడు కూడా ఆయన్ను దేకదని శాపనార్థాలు పెట్టారు.కేసీఆర్ కాలి గోటికి కూడా రేవంత్ రెడ్డి సరిపోరని, గతంలో కిరణ్ కుమార్ రెడ్డి లాంటి వారే ఇంతకంటే ఎక్కువ మాట్లాడి కాలగర్భంలో కలిసిపోయారని, రేవంత్ పరిస్థితి కూడా అంతేనని హెచ్చరించారు. ప్రస్తుతం అసెంబ్లీ గౌరవ సభలా లేదని, కౌరవ సభలా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఒకే ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే ముఖ్యమంత్రికి భయం పట్టుకుందని, అందుకే ఇటువంటి అర్థరహితమైన వ్యాఖ్యలు చేస్తున్నారని కేటీఆర్ జనగామ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## పింఛన్ల పెంపుపై ప్రభుత్వం గుడ్ న్యూస్

**(మొదటిపేజీ తరువాయి...)**

వర్గాలకు ఇస్తున్న రూ.2,016 పింఛన్‌ను రూ.4,000కు, దివ్యాంగులకు అందుతున్న రూ.4,016 పింఛన్‌ను రూ.6,000కు పెంచే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఆర్థిక శాఖ ప్రణాళికల మేరకు ముందుగా దివ్యాంగులకు పెంపు అమలు చేసి, ఆ తర్వాత దశలవారీగా మిగిలిన వర్గాలకు వర్తింపజేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. పింఛన్లతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే అంశంపైనా ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

**44 లక్షల మంది**

హైదరాబాద్ మలక్‌పేటలోని దివ్యాంగుల సంక్షమ శాఖ కార్యాలయంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దివ్యాంగుల సంక్షమానికి తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 44 లక్షల మంది వివిధ వర్గాల ప్రజలు ఆసరా పింఛన్లను పొందుతున్నారని గుర్తు చేశారు. పింఛన్లతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే అంశంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో చర్చించామని, త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీస్కెళ్లి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

**మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం**

విద్యా రంగంలోనూ కీలక మార్పులు రానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అంధులు, బధిర విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అలాగే ఇప్పటివరకు పదో తరగతి వరకే పరిమితమైన బ్రెయిలీ లిపి పుస్తకాలను ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయి వరకు విస్తరించనున్నారు. దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా దాదాపు 8 వేల మందికి ఉచితంగా సహాయక పరికరాలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అంతేకాకుండా, దివ్యాంగ జంటల వివాహాలకు కల్యాణలక్ష్మ పథకంతో పాటు అదనంగా మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.కొత్తగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామ సభల ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఈ చర్యలు అమలైతే రాష్ట్రంలోని లక్షలాది దివ్యాంగ కుటుంబాలకు ఆర్థికంగా, సామాజికంగా పెద్ద ఊరట లభించనుందని ప్రభుత్వం భావిస్తోంది.

## భారీగా తగ్గనున్న చమురు ధరలు

**టి మీడియా ,జనవరి 6 , ఢిల్లీ బ్యూరో :**

2026వ సంవత్సరంలో అంతర్జాతీయ ముడి చమురు ధరలు భారీగా తగ్గే ఛాన్స్ ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్టులో వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా చమురు నిల్వలు పెరగడం, డిమాండ్ తగ్గడంతో బ్రెంట్ క్రూడ్ ధర జూన్ 2026 నాటికి బ్యారెల్‌కు 50 డాలర్లకి పడిపోవచ్చని అంచనా. యూఎస్ ఇంధన సమాచార సంస్థ కూడా 2026 మొదటి త్రైమాసికంలో ధరలు సగటున 55 డాలర్లకు తగ్గుతాయని చెప్పుకొచ్చింది. అంతర్జాతీయ ధరలతో భారతీయ క్రూడ్ బాస్కెట్‌కు దగ్గరి రిలేషన్ ఉండటం, దేశీయంగా కూడా ముడి చమురు ధరలు గణనీయంగా తగ్గిపోనున్నాయి. ప్రస్తుతం బ్యారెల్‌కు 62.20 డాలర్లుగా ఉన్న భారతీయ క్రూడ్ ఆయిల్ ధరలు, రాబోయే రోజుల్లో 53.31 డాలర్లకు తగ్గే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక తెలిపింది. దీంతో మన దేశంలో ద్రవ్యోల్బణం అదుపులోకి రావడంతో పాటు పెట్రోల్ బంకుల్లో సామాన్యులకు ఇంధన ధరల భారం తగ్గిపోనుంది. 2026 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి క్రూడ్ ఆయిల్ ధరల్లో 14 శాతం తగ్గుదల కనిపిస్తే, రిటైల్ ద్రవ్యోల్బణం సుమారు 22 బేసిస్ పాయింట్ల మేర తగ్గిపోతుందని, ఫలితంగా 2027 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 3.4 శాతం దిగువకు చేరే ఛాన్స్ ఉందని ఎస్‌బీఐ రిపోర్టులో విశ్లేషించింది.మరోవైపు, వెనిజులా అధ్యక్షుడిని అమెరికా సైన్యం బంధించడాన్ని, చైనా సహా పలు దేశాలు తీవ్రంగా తప్పుపడుతున్నాయి. దీంతో అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరుగుతాయన్న ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఫలితంగా సురక్షతమైన పెట్టుబడి సాధనాలుగా భావించే బంగారం, వెండి ధరలపైకి నిధులు తరలి వెళ్తు?న్నాయి. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర 115 డాలర్లు, వెండి ధర 4 డాలర్లు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో మంగళవారం నాటికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.1,40,800కు, కిలో వెండి ధర రూ.2,71,000కు చేరుకుంది.



## కేంద్ర మాజీ మంత్రి సురేశ్ కన్నుమూత

**టి మీడియా ,జనవరి 6 , ఢిల్లీబ్యూరో :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి, పుణె మాజీ ఎంపీ సురేశ్ కల్మాడి (81) మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పుణెలోని దీననాథ్ మంగేష్కర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉదయం 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్తతో రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.



**రెండు రంగాల్లో కీలక పాత్ర పోషించిన సురేశ్**

సురేశ్ కల్మాడి రాజకీయాలతో పాటు క్రీడా పరిపాలన రంగంలోనూ కీలక పాత్ర పోషించారు. పుణె నుంచి పలుమార్లు లోక్‌సభకు ఎన్నికైన ఆయన, కేంద్ర రైల్వే శాఖలో సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. అంతేకాదు, భారతీయ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా సేవలందించారు.

**మధ్యాహ్నం పుణెలో అంతిమ సంస్కారాలు**

సురేశ్ కల్మాడి కుటుంబ వివరాల ప్రకారం, ఆయనకు భార్య, ఒక వివాహిత కుమారుడు, కోడలు, ఇద్దరు వివాహిత కుమార్తెలు, అల్లుళ్లు, మనవళ్లు ఉన్నారు. ఆయన భౌతికకాయం మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకు పుణెలోని ఎరండవణే ప్రాంతంలోని కల్మాడి హౌస్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు నవి పేఠ్‌లోని వైకుంఠ శ్మశానవాటికలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు.